అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 12 జనవరి 2025 పేజీలు : 04

వడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:

చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మనీయ మని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. సోమవారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాలమేరకు అధికారికంగా కలెక్టరేట్‌లో ఘనంగా జరిగాయి. తొలుత జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు వేరువేరుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బి.సి. సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తొలి సారిగా అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామం అన్నారు. వడ్డేఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆనాడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. 1857 లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్ర వహించారన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగా రైతులపై అధిక పన్నులు విధించడం పట్ల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడని జిల్లాకలెక్టర్ తెలిపారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా చేసిన త్యాగం ,దేశభక్తి, ధైర్యం ప్రజలహృదయాలలోనిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరం వారి మనసులలో గాఢమైన గుర్తింపును అందించే విధంగా వడ్డే ఓబన్న చరిత్ర నిలుస్తోందన్నారు. వడ్డే ఓబన్న ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటం, త్యాగాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. వడ్డే ఓబన్న,11 జనవరి 18 07 సంవత్సరంలో నంద్యాల జిల్లా సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో వడ్డే సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డే ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) పనిచేస్తూ బ్రిటిష్ పాలనలో గ్రామరక్షకుల జీతాలు రద్దు చేయబడిన తర్వాత రైతుల కష్టాలను గుర్తించి వారి హక్కుల సాధన కోసం ఉద్యమించారని ఎమ్మెల్యే తెలిపారు. 1845 సంవత్సరంలో వడ్డే ఓబన్న ఈ ఉద్యమంలో కీలకపాత్ర వహించారన్నారు. అలాగే సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించుకోవడానికి కారకులైన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సవితమ్మ కు వడ్డెర్ల సమాజం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్ల ను ఎస్టీలుగా గుర్తించాలన్న డిమాండ్ మరియు వడ్డెర్ల కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులు మంజూరు చేయుటకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది నవంబర్ మాసంలో అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వడ్డెర్లకు మద్దతుగా ప్రస్తావించిన తీరును గుర్తు చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించడం జరిగిందని, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భరతమాత స్వేచ్ఛ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న అని, నీతి నిజాయితీకి మారుపేరుగా మరో ఉద్యమకారుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడి భుజంగా ఉంటూ తన దేశభక్తిని చాటుకున్న గొప్ప దేశభక్తుడు వడ్డే ఓబన్న అని మాజీ మంత్రి తెలిపారు. జాతికి చేసిన సేవలు నేటికిని ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని తెలిపారు. ఆయన జీవితం నేటి యువతకు ఒక స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ముఖ్యంగా వడ్డే బోయ, యానాది, చెంచు తదితర బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి హక్కుల సాధన కోసం కృషి చేసిన గొప్ప మానవ వాది అని అన్నారు. అనంతరం పలువురు వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడైన వడ్డే ఓ బ న్న జయంతిని తొలిసారి అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, పలువురు వివిధ శాఖల అధికారులు మరియు వడ్డెర్ల సంఘం నాయకులు గోగుల చక్రపాణి, కృష్ణమూర్తి, సంపంగి గోవర్ధన్, తిరుపతేంద్ర, జేవి రమణ, జయచంద్ర, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం

- స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు వడ్డే ఓబన్న - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, హాజరైన అధికారులు, తదితరులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 11 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కడప ఆర్టీసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఒక కులానికి, ప్రాంతానికి చెందినవాడు కాదని ఆంధ్ర రాష్ట్రానికి నాయకుడు మాత్రమే కాదని, భారతదేశానికి స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఒక వీరుడు అన్నారు. భారతదేశం బ్రిటీష్ వారి నుండి స్వాతంత్రం పొందడంలో ఎవరెవరు వీరుడు పోరాడారంటే మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ తదితరుల గురించి మాట్లాడుకుంటామన్నారు. దేశంలో ప్రతి రాష్ట్రంలో ప్రాంతంలో ఒక్కొక్క నాయకులు వుండేవారని వారు పెద్దస్థాయిలో గుర్తింపు పొందలేదని అయితే వారు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. 9 వేల మంది ప్రజలతో స్ఫూర్తిని నింపి ఒక సైన్యంగా మార్చి బ్రిటీష్ పరిపాలనలో పేదల నుండి ఎక్కువ పన్నులు వసూలు చేస్తారంటే ఎటువంటి సహకారం లేకుండా పోరాటం చేశారని చివరికి వడ్డే ఓబన్న కూడా ప్రాణాలను పోగొట్టుకున్నారన్నారు. అలాంటి మహనీయుని జయంతి మహోత్సవాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించుకుంటున్నామని ఇందుకు చాలా గర్వంగా వుందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఒక బాధ్యత గల పౌరులుగా రాష్ట్రానికి దేశానికి పేద ప్రజలకు ఏం చేయొచ్చు అనేది ఆలోచించాలన్నారు. బిసి వెల్ఫేర్ కింద ఆరు రకాల కార్పోరేషన్లు వున్నాయని వాటన్నింటికీ ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక ఇచ్చిందని దానిని జిల్లాలో కూడా అమలు చేస్తున్నామన్నారు. అందరూ బాగా చదుకోవాలని మంచి స్థాయిలో ఉద్యోగం సంపాదించాలని కోరుతున్నారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. స్వతంత్రోద్యంలో వడ్డే ఓబన్న కీలకంగా పనిచేశారని బ్రిటీష్ వారు ఒక గ్రామాన్ని ఆక్రమించుకున్న సమయంలో అందరూ కులస్తులతో కలిసి వీరోచితంగా పోరాడారన్నారు. వడ్డే ఓబన్న జీవిత చరిత్ర గురించి బావితరాల పిల్లలు అందరికీ తెలియచేయాలన్నారు. అలాగే ఈ రోజు లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి కూడా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ డిడి సుభాషిని, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీంబాష, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది, వడ్డెర కులపెద్దలు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించ దగ్గ విషయం

- వడ్డెర్ల, వెనుకబడిన వర్గాల విజయంగా భావించవచ్చు..
- చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ఆ వర్గాలలో అభ్యున్నతి సాధ్యం
- వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట

వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జనవరి 11 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. వెనుకబడిన వర్గాల వారు రాజకీయాల్లో రాణించాల్సి న అవసరం ఎంతైనా ఉందని చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ఆ వర్గాలలో అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం వడ్డెర్ల, వెనకబడిన వర్గాల విజయంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాల వారి తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వడ్డెర సంఘం నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి చరిత్ర లిఖించాం: ప్రభుత్వ విప్ కాలవ

నూతన సిసిరోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త:

ప్రజా వ్యతిరేక పాలన తర్వాత రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో కుసుమంత అభివృద్ధికి నోచుకోలేదని దూయ్యబట్టారు. మండల పరిధిలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రహదారిని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019తర్వాత వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిందని ఆరోపించారు. స్వార్థ రాజకీయాలతోటే జగన్ ప్రభుత్వాన్ని నడిపారన్నారు. మినహా పేద, సాదల ఇబ్బందుల గురించి పట్టిచుకున్న దాఖాలాలు లేవన్నారు. 2024వరకు కొనసాగిన దౌర్జన్య, దుష్టపాలనకు 2024ఎన్నికల్లో ప్రజలు ముగింపు ఫలికి తమకు ఇష్టమైన ఎన్డీఏ కూటమిలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆహ్వానించారన్నారు. చంద్రబాబునాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగిన ప్రగతి పనులపై దృష్టి పెట్టిందన్నారు. ఐదేళ్లల్లో మరిచిన అభివృద్ధిని శరవేగంగా పట్టాలెక్కొస్తోందన్నారు. ఒకేరోజు రికార్డుస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 16వేల పైచిలుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారన్నారు. డిప్యూటి ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో ప్రధానంగా సిసిరోడ్లు వేయడానికి అనుమతులు ఇప్పించడం వెను వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.16.41కోట్లు విలువలైన 421పనులు మంజూరు చేయగా ఇప్పటికే 80%పూర్తి చేయడం సరికొత్త రికార్డు అని వివరించారు. సాంకేతిక కారణాలతో కొన్ని ఆలస్యమౌతున్నాయని తెలిపారు. వాటిని మరోసారి పునఃసమీక్షించి కొత్తగా ప్రారంభిస్తామన్నారు. సిసిరోడ్లు ప్రారంభంతో ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగ సంతోషాన్ని ముందే తెచ్చామన్నారు. అభివృద్ధికి కేవలం ఇది తొలిమెట్టేనని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, చదం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీం అనంత సిద్ధం

- 48 మందితో వైసీపీ జిల్లా కార్యవర్గం ఏర్పాటు
- అర్బన్ నుంచి సీనియర్ నేతలకు అవకాశం

అనంత వెంకట్రామిరెడ్డి

ఆలమూరు శ్రీనివాసరెడ్డి

కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి

మల్లెల వేణుగోపాల్

శేఖర్‌బాబు

అనంతపురం సిటీ, జనవరి 11 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పనిచేసే జిల్లా కార్యవర్గాన్ని పార్టీ అధినాయకత్వం నియమించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా అనంతవెంకటరామిరెడ్డి నియమితులైన నేపథ్యంలో 48 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారి సెక్రెటరీ ఆర్గనైజేషన్, సెక్రెటరీ యాక్టివిటీలతోపాటు అధికార ప్రతినిధులను పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఇందులో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి సీనియర్ నేతలకు అవకాశం కల్పించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి.జిల్లాప్రధాన కార్యదర్శిలుగా ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌని నాగన్న, సెక్రెటరీ ఆర్గనైజేషన్‌లుగా లింగాల రమేష్, చింతకుంట అమర్‌నాథ్, మల్లెల వేణుగోపాల్, సెక్రెటరీ యాక్టివిటీలుగా గురుశేఖర్‌బాబు, వంకదారి వెంకట కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధిగా చింతకుంట మధులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కమిటీలో ఎన్నికైన నేతలను పలువురు అభినందించారు.

జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

- ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు సద్వినియోగం చేసుకోండి - శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, జనవరి 11, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ ప్రజలందరూ సాంప్రదాయ పద్ధతిలో సందడిగా జరుపుకోవాలని జిల్లా ఎస్‌పి వి.రత్న కోరారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, జిల్లాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జూద క్రీడలు పేకాట, కోడి పందాలు, వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టరీ చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హెచ్చరించారు.పండగ సందర్భంగా సెలవులు రావడంతో ఎవరైనా తమ స్వగ్రామాలకు వెళుతున్న వారు విలువైన బంగారు ఆభరణాలు, వస్తువులు లాకర్లో గాని లేదా తమ వెంట తీసుకుని వెళ్ళి భద్రపరుచుకోవాలని సూచించారు. పోలీసు వారు ప్రజల కోరకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఎల్.హెచ్.ఎం.ఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వాహనాలలో తమ సొంత గ్రామాలకు వెళ్లేవారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా తమ స్వగ్రామాలకు వెళ్లాలన్నారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్టు వేసే విధంగా చెక్ పోస్టులు వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో కోడిపందాలు పేకాట వంటి వాటిపై డ్రోన్ కెమెరాలతో ,బెట్టింగ్ వంటి కార్యకలాపాల, నిర్వాహకుల పై నిఘా ఏర్పాటు చేశామని, అటువంటి వాటివి జరగకుండా ప్రత్యేక పోలీస్ టీములు ఏర్పాటు చేశామన్నారు.ఎక్కడైనా జూద క్రీడలో నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధించిన పోలీస్ వారికి తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 13వ తేది సోమవారం భోగి పండుగ ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడంతో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను రద్దు పరిచినట్లు జిల్లా ఎస్‌పి వి.రత్న శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేసేందుకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులు ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఎస్‌పిపి విజ్ఞప్తి చేశారు.

సంస్కృతాంధ్ర పండితుడు డా॥ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శివైక్యం

డా॥ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు సంస్కృత భాషల్లో పండితుడైన డాక్టర్ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శనివారం శివైక్యం చెందారు. అనంతపురంలోని కెఎస్ఎస్‌ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో సంస్కృత భాష అతిథి ఉపన్యాసకులుగా ఆయన పని చేస్తున్నారు. గుంటూరు జిల్లా పిరంగిపురంలో 1967 ఫిబ్రవరి 2న శర్మ జన్మించారు. ఎంఏ (తెలుగు), ఎంఏ (సంస్కృతం) పూర్తి చేశారు. సుందరకాండ అనే అంశంపై తెలుగులో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి పురాణం ప్రాజెక్టుతో ఆయనకు అనుబంధం ఉంది. అష్టాదశ పురాణాల తెలుగు అనువాద కార్యక్రమంలో కీలక భూమిక పోషించారు. ఇందులో భాగంగా బ్రహ్మాండ పురాణం, స్కంద పురాణం, శివపురాణంలో 3200 శ్లోకాలను సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించారు. అనంతపురంలోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో, సాయి విజ్ఞాన్ జూనియర్ కాలేజీ, పాఠశాలలో సంస్కృతం బోదిస్తున్నారు. దూర విద్య ద్వారా సంస్కృత తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణదేవరాయ ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ, ఎస్‌వి డిగ్రీ కాలేజీలలో సంస్కృత ఉపన్యాసకులుగా పని చేశారు. సంస్కృత భారతి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, పత్రాలను సంస్కృత శిక్షకులుగా వ్యవహరించారు. బిఎస్‌సి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంస్కృతం చంద్రమా, సంస్కృత ప్రశ్నోత్తర రూపకర్తగా వ్యవహరించారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం నవ సంస్కృత అధ్యయన కేంద్రంలో కేంద్రాధికారిగా పనిచేశారు. డాక్టర్ కలవకోలను కాశీ విశ్వేవ్వర శర్మ శివైక్యం చెందడం పట్ల తెలుగు భాషా వికాస ఉద్యమం జిల్లా సంయోజకులు, ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యత డాక్టర్ జాగర్లపూడి శ్యాంసుందర శాస్త్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

సత్యసాయి స్పోర్ట్స్ మీట్లో అబ్బురపరిచిన క్రీడా విన్యాసాలు 4

జోరుగా సాగుతున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్

కుష్టువ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

నూతన గోకులం షెడ్లను ప్రారంభించిన టిడిపి నాయకులు

గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

కంబదూరు , జనవరి 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాళ్ళూరు, వెంకటం పల్లి, రాళ్లనంతపురం , కూరాకులపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధుల కింద పాడి రైతులు నూతనంగా నిర్మించిన గోకులం (పశువుల) షెడ్లను శనివారం మండల టిడిపి నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు హయాంలోనే ఏపీ అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. మండల వ్యాప్తంగా 60 గోకులం షెడ్లు మంజూరు కాగా పాడి రైతులు 10 శాతం వాటాతో నిర్మించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్ శివన్న ,మాజీ ఎంపీపీ అమిలినేని లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పే స్వామి, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, కూరాకులపల్లి సుబ్బరాయప్ప, క్లస్టర్ ఇంచార్జి తిమ్మరాయుడు , నాగరాజు ,పాళ్లూరు చెరువు సంఘం ప్రెసిడెంట్ రాఘవేంద్ర, ఏపీవో సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ ఉస్మాన్ , ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్ టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వైయస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ములకనూరు తిమ్మరాయుడు నియామకం

కంబదూరు ,జనవరి 11, ప్రభాతవార్త

వైకాపా సీనియర్ నాయకులు ములుకనూరు తిమ్మరాయుడు

వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంబదూరు మండలం ములుకనూరుకు చెందిన తిమ్మరాయుడును వైసీపీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు ,కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాల శాలువాలతో సన్మానించారు. అనంతరం తిమ్మరాయుడు మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, కళ్యాణ దుర్గం నియోజవర్గ ఇన్ ఛార్జ్ తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నూతన గోకులం షెడ్లు ప్రారంభోత్సవం

నూతన గోకులం షెడ్లను ప్రారంభించిన కళ్యాణదుర్గం టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోళ్ళ పాత చెరువు గ్రామాలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గోకులం షెడ్లను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు శనివారం రోజున టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు గోకులం షెడ్లను ప్రారంభించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు కావలసినటువంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని రైతులు దీనిని గమనించి ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితా బజ్జన్న రమేష్ బాబు మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్ ఎంపీటీసీ ఓబయ్య చంద్ర నాయుడు వాటర్ షెడ్ వైస్ చైర్మన్ లింగమయ్య రైతు హనుమంత రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ బ్రహ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఏరి స్వామి డీలర్లు తిమ్మరాజు సి బావి నారాయణస్వామి వాటర్ షెడ్ కమిటీ నెంబర్లు పరశురాం వన్నూరు స్వామి సాంబశివ మహబూబ్ బాషా పాత చెరువు రాము సంజన నాగరాజు ఓంకార చంద్ర నరసింహ కన్నేపల్లి ఆంజనేయులు మీ సాలు ఓబులప్ప సురేష్ మనోహర్ నాగభూషణం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పశువుల షెడ్డులను ప్రారంభించిన ఎంపీడీవో కూటమి నాయకులు

బ్రహ్మసముద్రం జనవరి 11 ప్రభాతవార్త

గోకులం షెడ్డులను ప్రారంభిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం యర్రకొండావారపల్లి, నాగిరెడ్డి పల్లి మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎన్ పథకం ద్వారా రాయితీపై రైతులు బి ఏర్రిస్వామి, కరే గౌడ, కాలాడి అక్కమ్మ గోకులం షెడ్లను నిర్మించుకున్నారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మసముద్రం మండల అభివృద్ధి అధికారి నంద కిషోర్, ఏపీ ఓ పండరిష్,హాజరై ఉపాధిహామీ పథకం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో నిర్మించిన మూడు మినీ గోకులం (పశువులు) షెడ్లను ప్రారంభించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. గారి ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు గారి సూచనల మేరకు టీడీపీ నాయకులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. మినీ గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లి సర్పంచ్ కే సందీప్ కుమార్, టీడీపీ నాయకులు రేషన్ డీలర్ గొల్ల రామన్న, గొల్ల తిరుమల, గొల్ల శివ యాదవ్, గొల్ల శివమూర్తి, ఆది,గొల్ల శివారెడ్డి, బోయ శ్రీకాంత్, గొల్ల రాజశేఖర్, బోయ చిత్తయ్య, గొల్ల మల్లికార్జున, పాల వెంకటాపురం అమర లింగ రెడ్డి, పొన్నం నవీన్, లింగమయ్య, మచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర యాదవ్, నాగి రెడ్డి పల్లి టీడీపీ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ ఏరి స్వామి, కరేగౌడ, స్కూల్ కమిటీ చైర్మన్ మల్లికార్జున, కాలడి సత్యప్ప, టెక్నికల్ అసిస్టెంట్ వన్నూరుస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, కొల్లన్న, మేకప్ప గారి రాము,అశోక్, బసి రెడ్డి, ఐటీడీపీ మండల అధ్యక్షుడు ఎం లోకేష్, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న సుదర్శన్.

కణేకల్లు, జనవరి 11 ప్రభాతవార్త:

సభ్యత్వం తీసుకుంటున్న సుదర్శన్

మండల పరిధిలోని కళ్ళుకుర్తి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన మరియు వాల్మీకీ సాధికార సమితి సభ్యులైన సుదర్శన్ తెలుగు దేశంలోని శాశ్వత సభ్యత్వం కోసం అక్షరాల లక్ష రూపాయలతో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీనవర్గాల పోరాట స్ఫూర్తిదాత వడ్డే ఓబన్న... ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, జనవరి 11 ప్రభాతవార్త:

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

బలహీనవర్గాల పోరాట స్ఫూర్తిదాత వడ్డే ఓబన్న అని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గంలో శనివారం జరిగిన ఓబన్న .యంతి వేడుకలో ఆయన మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు, స్వాతంత్ర్య ఉద్యమం కంటే బ్రిటీష్ తెల్ల దొరలను గడగడ లాడించిన పోరాటవీరుడు ఎందరో వెనుకబడ్డ వర్గాలకు పోరాటపటిమను గుర్తుచేశారన్నారు. మరుగునపడ్డ నేకమంది వీరులను సమాజినికి పరిచయం చేసి ఆయా సామాజిక వర్గాలు మరింత ముందడుగు వేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. పోరాటయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించటానికి ముఖ్యమంత్రి అనుమతించడం హర్షించతగ్గ పరిణామమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, దోపిడి విధానాలకు నిరసనగా ఈ ప్రాంత విముక్తి కోసం పోరాడి అసువులు బాసిన వ్యక్తిని స్మరించునే అవకాశం దక్కడం గొప్ప అదృష్టంగా బావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో వడ్డేర్లకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం లబించినట్లు ఉందన్నారు. బిసిలను గుర్తించి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ లకు ధన్యవాధాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే గోవిందరాజులు, వడ్డే శ్రీనివాసులు, వడ్డే మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా సెక్రెటరీగా పాటిల్ కేశవరెడ్డి

కణేకల్లు, జనవరి 11 ప్రభాతవార్త:

వైయస్ఆర్సిపి జిల్లా సెక్రెటరి పాటిల్ కేశవరెడ్డి ఫైల్ఫోటో

అనంతపురం జిల్లా వైయస్ఆర్సిపి సెక్రెటరీగా కణేకల్లు మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన పాటిల్ కేశవరెడ్డిని ఎన్నుకున్నట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న వైయస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి మరియు రాయదుర్గం వైయస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి ఆయన ధన్యవాధాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవకాశాన్ని కల్పించినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం, జనవరి 11 ప్రభాతవార్త:

గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న వాల్మీకీ జోగప్ప

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మిస్తున్న గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ బిఎస్ఎఫ్ సోల్జర్ తెలుగుదేశం నాయకుడు వాల్మీకీ జోగప్ప రైతులకు సూచించారు. శనివారం రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింది రూ.2.30లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను గ్రామ కార్యదర్శి శ్వేత ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామములోని తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జీ వాల్మీకీ సిద్దప్ప, మాజీ సర్పంచ్ మాతేష్ నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకీ జోగప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంటలపై ఇన్సూరెన్స్ తదితర సంక్షమ పథకాలను అందిస్తుందని దీంతో పాటు గ్రామంలోని రైతులకు పశువులు, గొర్రెలు పెంపకం పెంచుకోవడానికి రైతు తాహతను బట్టి సబ్సిడీ మొత్తాన్ని అందిస్తుందని తెలిపారు. కావున సకాలం మంజూరైన షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా గోకులం షెడ్లు ప్రారంభించామని రెండో విడతలో కూడా అధిక మొత్తంలో మంజూరు అవుతున్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాది మీ ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, తెదేపా నాయకులు బోయ మేస్త్రీ సిద్దప్ప, పల్లెపల్లి తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకరప్ప, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం..

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. జయరామిరెడ్డి

ఎన్ విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ప్రంచవ్యాప్తంగా దేశము యొక్క గొప్పతనాన్ని వివరించారు. నేటి యువత ఆయన చెప్పిన లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే దాకా ఆగద్దు అనే సూక్తిని గుర్తించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అతడు చేసిన సేవలకు గుర్తిరపుగా 1984 నుండి ప్రతి సంవత్సరం తన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు శేషయ్య, సూర్యనాగి రెడ్డి, సుధాకర్, శైలజ, జోష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

బ్రహ్మసముద్రం జనవరి 11 ప్రభాతవార్త

వడ్డే ఓబన్న జయంతి దృశ్యం

ఘనంగా స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతిని ఎంపీడీవో కార్యాలయం లో శనివారం ఎంపీడీవో నందకిషోర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుని స్ఫూర్తిని వివరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సురేష్ టైపిస్ట్ సుధాకర్ సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర సిబ్బందితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు

యువకుల్లో ప్రతిభను వెలికితీయడానికి క్రీడా పోటీలు.

రాయదుర్గం, జనవరి 11 ప్రభాతవార్త:

క్రికెట్ టోర్నమెంట్ కప్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ.

గ్రామీణ ప్రాంతల యువకుల్లో ప్రతిభను వెలికితీయడానికి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ క్రికెట్ టోర్నమెంట్ కప్ ను ఆయన ఆవిష్కరించారు. కాలవ ఫౌండేషన్ తరపున గెలుపొందిన జట్టుకు కాలవ భరత్ రూ.40,000 నగదును అందజేస్తాడని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగొడ మంజునాథ, క్లస్టర్ ఇంచార్జీ కాలవ సన్నన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆత్మకూరు జనవరి 11 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతిని మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకొన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుని స్ఫూర్తిని వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక వడ్డే నాయకులు విన్నపం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వడ్డే ఓబన్నా జయంతి ని అధికారికంగా జరుపుకోవాలని అద్దేశాలు ఇచ్చినందుకు ఎల్లపుడూ టీడీపీ పార్టీ కి వెన్ను దన్నుగా ఉంటామని నాయకులు తెలిపారు వడ్డే ఒబన్న జయంతి నీ అధికారికంగా జరుపు కొనేందు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఒప్పించాలని మా వడ్డే కులస్తులు మాజీ మంత్రివర్యులు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకు పోగా వారు వెంటనే స్పందించి వడ్డే ఓబ్బన్న జయంతిని అధికారికంగా జరిపించాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం రాష్ట్ర నాయకుడు నాగేంద్ర, వడ్డెర్ల సంఘం మండల నాయకురాలు సరళమ్మ, వడ్డే సద్దన్నప్ప, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ వెంకట్ నారాయణ, ఆత్మకూరు మండలం బీసీ సెల్ నాయకులు ఓబులపతి, హక్కులను దాసు కార్తీక్ నందన్, వడ్డే వసూరప్ప, వడ్డేసిన, వడ్డే వెంకటరాముడు, వడ్డే ఉల్లిగన్న, వెంకట్రాముడు, వడ్డెర్ల సంఘం నాయకులు,టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటి కార్మికుల కళ్ళలో ఆనందం నింపిని ఎమ్మెల్యే అమిలినేని..

సొంత నిధులతో సంక్రాంతి కానుకలు పంపిణి..

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:

సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ధర్మతేజ

కళ్యాణదుర్గం మున్సిపాలిటి కార్మికుల కళ్ళలో ఆనందం నింపారు. కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు శనివారం ప్రజావేదిక లో టీడీపీ నాయకులు ధర్మతేజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ సీనియర్ నాయకుల తోకలిసి మున్సిపాలిటి కార్మికులకు సంక్రాంతికానుక కింద నూతన వస్త్రాలు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

శభాష్ అనిపించుకున్న పోలీస్....

నలుగురు పిల్లలను రెండు గంటలోనే ట్రేస్‌చేసి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు..

డి.హీరేహాళ్, జనవరి 11 ప్రభాతవార్త:

కర్ణాటక రాష్ట్రంలోని ఉలిగి వద్ద నుండి పిల్లలను తీసుకువస్తున్న పోలీసులు.

ఇంట్లో తిట్టారన్న బాధతో చెప్పాపెట్టకుండా వెళ్లిన నలుగురు పిల్లలను రెండు గంటల్లోనే ట్రేస్ చేసి వారి వారి తల్లిదండ్రులకు అప్పగించిన డి.హీరేహాళ్ పోలీసులు. శనివారం రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిలు తెలిపిన వివరాల మేరకు డి.హీరేహాళ్ మండల పరిధిలోని జాజరకల్లు గ్రామానికి చెందిన నలుగురు మైనర్ పిల్లలు శనివారం తెల్లవారుజామున రెండుగంటలకు ఇళ్ల నుండి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయారన్నారు. ఈ నలుగురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారని, ఇరుగు పొరుగు ఇళ్లకు చెందిన వారన్నారు. నలుగురు మైనర్ పిల్లలు ఇళ్ల నుండి చెప్పకుండా వెళ్లిపోయారని వారి ఆచూకీ తెలియజేసి అప్పగించాలని జాజరకల్లు గ్రామానికి చెందిన అమ్రేష్ శనివారం ఉదయం 11.30గంటలకు డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ విషయం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారని, పిల్లల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. మరో వైపు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బృందంగా వెళ్లికర్ణాటక రాష్ట్రం లోని ఉలిగి గ్రామంలో ఉన్నట్లు గుర్తించి హ్యాండోవర్ చేసుకున్నట్లు తెలిపారు. వారికికౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం ఆ నలుగురు మైనర్ పిల్లలను వారివారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నలుగురి పిల్లలలో ఇద్దరికి తల్లిదండ్రులు కూడా లేరన్నారు. కేవలం రెండు గంటల్లో పిల్లలను అప్పగించిన రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్, కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబులు అబినందించారు.

మళ్లీ ఆలయంలో దొంగలు పడ్డారు

- సంతేబిదునూరులో చోరి

హిందూపురం జనవరి 11 ప్రభాతవార్త

హుండీ పగలగొట్టిన దృశ్యం

హిందూపురం పరిసర ప్రాంతాల్లో ఆలయాలే టార్గెట్ గా దొంగలు చెలరేగిపోతున్నారు. కొద్దిరోజుల కిందట పట్టణంలోని శ్రీ గుడ్డం రంగనాథ స్వామి ఆలయంలో హుండీ పగలగొట్టి చోరీ సంఘటన జరగగా తాజాగా శనివారం తెల్లవారుజామున మండలంలోని సంతే బిదునూరు నందు ప్రాచీనమైన శ్రీ ఆంజనేయ నాన్వి విదేవాలయంలో దొంగలు పడ్డారు. ఆలయం గేట్లు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించగానే సీసీ కెమెరాలను, సిసి ఫుటేజ్ హార్డ్ డిస్క్ లను కూడా కాజేశారు. తదుపరి ఆలయంలోనికి ప్రవేశించి హుండీని ఇనుపరాడులతో తెరిచి నగదును తస్కరించారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో పూజారి ఆలయానికి వెళ్లి చూడగా దొంగతనం జరిగిన విషయం బయటపడింది. రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టారు. మధ్యాహ్నం పోలీసుల క్లూస్ టీం రంగంలోకి దిగి ఆధారాల కోసం సేకరణ చేశారు.



సిసి ఫుటేజ్ హార్డ్ డిస్క్ మాయం

టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడిపై దాడి

హిందూపురం జనవరి 11 ప్రభాతవార్త

గాయపడిన హిదాయత్

తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు హిదాయత్ పై శనివారం సాయంత్రం దాడి జరిగింది. సూగురు సమీపంలో తమ ఇటుకల బట్టిలో ఉండగా వైసీపీకి చెందిన సోహెబ్ మరికొందరు తనపై కత్తితో దాడి చేశారని పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగిన వెంటనే కుటుంబీకులు బాధితున్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కడుపు, చేతి పై గాయాలు తగిలే గాయాలయ్యాయి. అయితే బాధితుని ఆరోగ్యం పై తీవ్ర ఆందోళన పడాల్సిందేమీ లేదని డాక్టర్ వెల్లడించారు. టూటౌన్ సిఐ కరీం, వన్టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. కాగా గతంలోనే హిదాయత్ కుటుంబం, సోహెబ్ కుటుంబాల మధ్య తగాదాలు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, తదితరులు ప్రభుత్వాసుపత్రికి వచ్చి బాధితున్ని పరామర్శించారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

హిందూపురం టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

వడ్డే ఓబన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా అమరావతిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప పాల్గొన్నారు హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురం లో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ బాలాజీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి దివాళి అర్పించారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి వైసిపి నాయకులు నివాళి

హిందూపురం టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

వడ్డే ఓబన్న విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం హిందూపురం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డిలు వైసీపీ నాయకులు శ్రీకంఠపురం లోని వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా దీపిక వేణు రెడ్డిలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన సేవలు కొనియాడారు.

వైసిపి మండల కన్వీనర్‌గా నిస్సార్‌అహ్మద్

లేపాక్షి, జనవరి 11 ప్రభాతవార్త

మండల కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలియచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల వైసిపి కన్వీనర్‌గా నయ్యద్ నిస్సార్ అహ్మద్‌ను వైకాపా అధి నాయకత్వం ఎంపిక చేస

03ATP11_03ATP11.qxd 11-01-2025 PM 10:32 Page 1

ఎఫ్‌కె తాజ్ మహాల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న రుత్విక్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి

అనంతపురం కల్చరల్, జనవరి 11 ప్రభాతవార్త

అనంతపురం, పరిసర ప్రాంత ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో అనంత నగరంలో ఎఫ్‌కె తాజ్‌మహాల్ ఎగ్జిబిషన్ మొట్టమొదటి సారిగా కనీవినీ ఎరుగని రీతిలో భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేయడం జరిగిందని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రుద్రం పేట బైపాస్ వద్ద రుత్విక్‌రెడ్డి ప్రదీప్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎఫ్‌కె ఎగ్జిబిషన్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఫకృద్దీన్ మాట్లాడుతూ.. అనంతలో మునుపెన్నడూ లేని విధంగా ఢిల్లీ ఎర్రకోట ముఖద్వారంతో సినిమా తరహాలో తాజ్‌మహాల్ శెట్టింగ్‌తో ఎఫ్‌కె.తాజ్ మహాల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలు పెద్దలు కుటుంబ సభ్యులందరూ సరదానుభూతిని పొందే తాజ్ మహాల్ అధునాతన హంగులతో అందరికి వినోదాన్ని ఆహ్లాదాన్ని అందించే అమ్యూజ్‌మెంట్, మహిళల కోసం ప్రత్యేకంగా వివిధ రాష్ట్రాల నుండి గృహోపకరణ వస్తువులు, కళానైపుణ్యం గల బెడ్ షీట్స్, హ్యాండి క్రాఫ్ట్, జ్యువెల్లరీ ఐటమ్స్, లేటెస్ట్ హ్యాండ్ బ్యాగ్స్, రెడీ మేడ్స్ సరసమైన ధరలకు లభిస్తాయాని, ఢిల్లి మసాలా అప్పడం, సిమ్లా బజ్జి, గోబి పంచూరియ, పావ్ బాజీ, ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ తదితర రుచికరమైన తినుబండారాలు, అదే విధంగా కొలంబస్, జైంట్ వీల్, క్రాస్ వీల్, రోలార్ కోస్టర్ వంటి అనేక రకాల ఎమ్యూజ్ మెంట్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకొని వినోదభరితమైన ఆహ్లాదాన్ని పొందాలని కోరారు. నగరంలోని రుద్రం పేట బైపాస్‌రోడ్డు, ఇండియన్ ఆయిల్‌పెట్రోల్ బంక్ పక్క, సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర ఈ నెల 10వ తేది నుంచే ప్రారంభమైందని సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు ఫకృద్దీన్ తెలియజేశారు. కార్యక్రమంలో అంకిత్, నిఖిల్, రెహమాన్, చంద్రశేఖర్‌రెడ్డి సందర్శకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శిగా నీరుగంటి నారాయణరెడ్డి

అనంతపురం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త

నీరుగంటి నారాయణరెడ్డి

అనంతపురం రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు, జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు నీరు గంటి నారాయణరెడ్డిని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించినట్లు రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కార్యాలయం వారు తెలిపారు. ఈ సందర్భంగా నీరుగంటి నారాయణరెడ్డి మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గుర్తించి నన్ను వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా సిఫారసు చేయడంతో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. నా ఎంపికకు సహకరించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి, జిల్లా మండల వైఎస్ఆర్సిపి నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

వైఎస్ఆర్‌సిపి రూరల్ మండల కన్వీనర్ 2 గా గోవిందరెడ్డి

అనంతపురం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త

గోవిందరెడ్డి

అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు గోవింద్ రెడ్డిని వైఎస్ఆర్సిపి రూరల్ మండలం కన్వీనర్ 2 గా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించినట్లు రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కార్యాలయం వారు తెలిపారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లా డుతూ నేను పార్టీకి చేసిన సేవలను రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గుర్తించి నన్ను వైఎస్ఆర్సిపి రూరల్ మండలం కన్వీనర్ 2 గా సిఫారసు మేరకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను రూరల్ మండ లం కన్వీనర్ 2 గా రెండవసారి నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. నా ఎంపి కకు సహకరించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి, జిల్లా మండల వైఎస్ఆర్సిపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళులు

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 11 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 2018 జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు, వడ్డే కుంచపు గంగాధర్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, రేనాటి రణవీరుడు ఆనాడు బ్రిటీష్‌వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసి ధైర్యంగా ఎదుర్కొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, అటువంటి మహానీయుని జీవితం నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శాంతకుమార్, అశోక్, శింగనమల బిజెపి అధ్యక్షులు బోబిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, గౌతమ్, దిలీప్, శ్రీనాథ్, మల్లోబులు, యువరాజ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్‌వి.నారాయణ

శింగనమల, జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం పంచాయితీ చిన్న జలాలపురం గ్రామానికి చెందిన ఎన్‌వి.నారాయణను వైఎస్ఆర్‌సిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, అదే విధంగా తన నియామకానికి సహకరించిన శింగనమల నియోజకవర్గ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి, జిల్లా నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్‌సిపి బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎన్‌వి.నారాయణ (ఫైల్‌ఫోటో)

మున్సిపల్ కార్మికులకు పనిపముట్లు అందజేత

- దినేష్ చౌదరిని అభినందించిన ఎమ్మెల్యే సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, టిడిపి నాయకులు గంగారామ్

అనంతపురం అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేస్తున్న దృశ్యం

45వ డివిజన్‌లో పని చేసే మున్సిపల్ కార్మికులకు టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్‌చౌదరి పనిముట్లు అందజేశారు. తన సొంత ఖర్చులతో పనిముట్లు కొనుగోలు చేసి వాటిని అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు గంగారాం చేతుల మ ఈదుగా ఈ పనిముట్లను మున్సిపల్ కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా దినేష్ చౌదరి మాట్లాడుతూ.. పనిముట్లు సరిగా లేక మున్సిపల్ కార్మికులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా తన సొంత ఖర్చులతో వీటిని అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభిప్రాయ పడ్డారు. దినేష్ చౌదరి దగ్గుపాటి ప్రతాప్‌తోపాటు బుగ్గయ్య చౌదరి, గంగారాం ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కార్మికులకు మనం ఎంత సహాయం చేసినా తక్కువే అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పోరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, టిడిపి నాయకులు రమణ, నరేంద్రచౌదరి, దాడి శ్రీనివాస్‌చౌదరి, కడ్డీల శీన, మహిళా నాయకురాలు చరిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

.వడ్డే ఓబన్న చిత్రపటాని పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పామిడి, జనవరి 11 ప్రభాతవార్త

ఉయ్యాలవాడ నరశింహారెడ్డికి నమ్మినబంటుగా ఆయన సైన్యాధ్యక్షులుగా వడ్డే ఓబన్న అనేక సేవలందించారని వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వడ్డే శివ, వడ్డే ఆనంద్‌బాబు, వడ్డే రవి, వడ్డే మనోజ్‌కుమార్ కొనియాడారు. స్థానిక వడ్డే సాధికార భవనం నందు వడ్డెర్ల సంఘం ఆద్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమరమోదుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రేనాటి ప్రాంతంలో జన్మించిన వడ్డే ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారన్నారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని కానీ 1847లో తెలుగునాట ఉయ్యాలవాడ నరశింహారెడ్డితో కలిసి బ్రిటీష్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలుపటం కోసం వడ్డే ఓబన్న వీరోచితంగా పోరాటం చేశాడని తెలిపారు. ఉయ్యాలవాడ నరశింహారెడ్డి సాయుధ పోరులో సైన్యాధ్యక్షులుగా వీరోచిత పాత్రను పోషించిన వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిని ఇచ్చేలా ప్రాచుర్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.స్వాతంత్ర్య సమరమోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించటం శుభపరిణామం అంటూ వందల సంవత్సరాలు మరుగున పడిన ఆయన ఖ్యాతిని వెలుగులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వడ్డెర్ల సంఘం నాయకులు వలిపి రామాంజనేయులు, నారాయణస్వామి, వెంకటేష్, మారుతి, సూరి, బాలాంజనేయులు, కృష్ణ, సుధాకర్, రమణ, శ్రీరాములు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు

నార్పల,జనవరి11 ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్కూల్ రోజులను గుర్తు చేసుకుంటూ,జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. స్కూల్లో చేసిన సరదా అల్లర్లు,టీచర్ల పాఠాలు, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ మళ్లీ కలుసుకోవడం పట్ల అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సత్కారం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రామచంద్ర,శ్రీనివాసులు నాయుడు,లక్ష్మీ నారాయణ,అబ్రహం, శైలజ,బేగం, ప్రసాద్, మస్తాన్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యా యులు తమ పాఠాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థుల ప్రగతిపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి,ప్రభుదాస్, అల్లాబకాస్,మదర్ వలి, సుదర్శన, తిమ్మప్ప,నరేష్, నాగేంద్ర,రామాంజ నేయులు కలిసి దాదాపు 300 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని,25 సంవత్స రాల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

మిలటరీ మద్యం స్వాధీనం

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

అక్రమ మార్గంలో నిలువ ఉంచిన 20 ఫుల్ బాటిల్ మిలిటరీ మద్యంను ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. శనివారం డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో అనంతపురం నగరానికి చెందిన షేక్ జమాల్ బాషా అనే వ్యక్తి మిలటరీ మద్యాన్ని అక్రమ పద్ధతిలో నిలువ ఉంచాడనే సమాచారం మేరకు అతని ఇంటిపై తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నిర్వహించిన మిలటరీ మద్యం ను కనుగొని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ వ్యక్తుల వద్ద ఈ మధ్య జమాల్ భాషా కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించాలని పథక రచన చేసినట్లు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ బహిరంగ మార్కెట్లో రూ.45 వేలుగా పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ పద్ధతిలో ఇతర రాష్ట్రాల మధ్యాన్ని గాని, మిలిటరీ మధ్యాన్ని గాని నిలువ ఉంచకూడదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ దాడుల్లో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు జయనరసింహ, జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి మరియు హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్ కానిస్టేబుల్ నరసింహ నాయక్, ఎర్రి స్వామి, హరినాథ్ రెడ్డి, సావిత్రి మరియు కృష్ణా నాయక్ తదితరులుపాల్గొన్నారు.

వైసీపీకి జోజోడే కుమార్ రాజీనామా

పామిడి, జనవరి 11 ప్రభాతవార్త

వైసీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ శనివారం ఆపార్టీకి రాజీనామా చేశారు. వైసీపీ పట్టణ కన్వీనర్‌గా పార్టీని బలోపేతం చేస్తూనే కార్యకర్తల అభ్యున్నతికి కృషి చేయటం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాలతో కన్వీనర్ పదవితో పాటు పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నానని ఈవిషయాన్ని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.వెంకట్రామిరెడ్డికి తెలియజేయటం జరిగిందని ఆయన వెల్లడించారు.

పాడిపశువుల సంరక్షణకు గోకులం షెడ్లు ఎంతగానో దోహదపడుతాయి

- ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ

- గ్రామపంచాయతీల్లో గోకులం పశువుల షెడ్ల ప్రారంభం

షెడ్డులోకి పశువును తీసుకోస్తున్న రైతులతో ఎంపీడీఓ తేజోష్ణ.

పామిడి, జనవరి 11 ప్రభాతవార్త

పాడిపశువుల సంరక్షణకు గోకులం షెడ్లు ఎంతగానో దోహదపడుతాయని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద వివిధ గ్రామపంచాయతీల్లో నిర్మించిన 32 గోకులం పశువుల షెడ్లను శనివారం ఎన్డీఏ కూటమి నాయకులు రైతులతో కలిసి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ప్రభుత్వం పాడికి రక్షణగా గోకులాలను నిర్మించటం జరిగిందన్నారు. వ్యవసాయానికి సమాంతరంగా పాడిపశువుల పెంపకంపై దృష్టిని సారించి రైతులకు అన్ని విధాల మేలును చేకూరుస్తుందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు గ్రామీణ ఉపాధిహామి పథకం నిధులతో పశువుల షెడ్లను నిర్మించటం జరిగిందని తెలియజేస్తూ పాడి రైతులు గోకులం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి కృష్ణకుమార్, ఏపిఓ మల్లేశ్వరి, టిడిపి కన్వీనర్ ముసలిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ, నాయకులు రాజేష్‌నాయక్, రమేష్ నాయక్, గ్రామపంచాయతీ సర్పంచులు, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శోభన్‌బాబు సినీ గీతాల సంగీత విభావరి

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 11 ప్రభాతవార్త

శోభన్‌బాబు 89వ జన్మదినోత్సవ సందర్భభంగా జనవరి 14న స్థానిక కృష్ణ కళామందిర్‌లో అనంత శోభన్‌బాబు సేవా సమితి, ఉపాధ్యాయ కళా సమితి వారి సంయుక్తంగా శోభవన్‌బాబు సినీ గీతాల సంగీత విభావరి నిర్వహిస్తున్నారు. అలనాటి శోభబాబు చిత్రాలలోని అద్భుతమైన మెలో డీ అండ్ బిట్స్‌ను ఉపాధ్యాయ కళా సమితి గాయకులు ఆలపించి సినీ గీతాభిమానులను అలరిస్తారని, కావున శోభన్‌బాబు అభిమానులు, సిటీ గీతాల అభిమానులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని అనంత శోభన్ సేవా సమితి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శోభవన్‌బాబు సేవా సమితి సభ్యులు శ్రీనాగభూషణం, శ్రీభేకరి శ్రీనివాసులు, సిరాజ్, వెంకటరామిరెడ్డి, రోషణవల్లి, లక్ష్మినారాయణరెడ్డి, గౌస్ పీర్, కర్నూల్ శ్రీనివాసులు, రఫీ, అమర్‌నాథ్, రాజు, ఆసర్‌బాషా, కదిరి ప్రసాద్ చలపతి పుట్టపర్తి నరసింహులు, ఇరన్ మార్ట్ వెంకటేషులు, ఉపాధ్యాయ కళాసమితి కళాకారులు బాలమురళీ కృష్ణ, రాజమాంజ్, చంద్రమౌళి, ఆదినారాయణరెడ్డి, దాదా ఖలందర్ పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నార్పల,జనవరి 11 ప్రభాతవార్త

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నార్పల మండలంలోని గారభావి కొట్టాల కాలనిలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుల్తాన్ పేట గ్రామం గారబావి కొట్టాల కత్తి దాసు మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన ఓబన్న చేసిన పోరాటాల విశిష్టతను స్మరించుకున్నారు. వడ్డే ఓబన్న 1807 జనవరి 11న రేనాటి ప్రాంతంలో సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో జన్మించారు.ఈస్టిండియా కంపెనీ అధికారుల నిర్బంధ చర్యలు,శిస్తుల వసూలు విధానం కారణంగా రేనాటి పాలెగాళ్లతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటాన్ని చేపట్టారు.ఈ పోరాటంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేతృత్వంలో పనిచేసి,తన సైన్యాధ్యక్షుడిగా అత్యంత కీలక పాత్ర పోషించారు. వడ్డే ఓబన్న త్యాగాలు గుర్తించాల్సిన అవసరం ఉందని నార్పల గారభావి కొట్టాల పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా గారభావి కొట్టాల కత్తి దాసు మాట్లాడుతూ వడ్డే ఓబన్న పోరాటం, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉప్పర సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన లీలా మనోహర్

లీలా మనోహర్

పామిడి, జనవరి 11 ప్రభాతవార్త

ఉప్పర కులస్థులకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందని ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లీలా మనోహర్ పేర్కొన్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ఉప్పర సగర సంఘం అధ్యక్షులు తాడిశెట్టి గోపి అందించిన తన నియామక పత్రాన్ని ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లీలా మనోహర్ శనివారం పత్రికలకు విడుదల చేశారు. ఉప్పర కులస్థుల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఉప్పర కులస్థులను విముక్త సంచార జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తూనే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తన ఎన్నికకు సహరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

సంక్రాంతి సంబరాలకు ఆహ్వానం

కూడేరు, జనవరి 11 ప్రభాతవార

స్థానిక మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా సోమవారం నుంచి మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు జల్లిపల్లి గ్రామ ప్రజలు తెలిపారు. 13వ తేది సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని గెలిచిన వారికి మూడు బహుమతులకు గాను 13 తులాల వెండి దీపాలు ఇస్తున్నట్లు తెలిపారు. 14వ తేది మంగళవారం పురుషులకు పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామని మొదటి బహుమతి 3116, రెండవ బహుమతి 2116, మూడవ బహుమతి 1116 ఇస్తున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 9 గంటలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, గెలిచిన వారికి, మొదటి బహుమతి 5116, రెండవ బహుమతి 3116 మూడో బహుమతి 2226 ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు మహిళలకు కుర్చీ ఆటలు మొదటి బహుమతి 1000 రెండవ బహుమతి 500 ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలకు తాడాట, మొదటి బహుమతి 1000 రూపాయలు రెండవ బహుమతి 500 అలాగే 15న బుధవారం రాతిదూళం లాగుడు పోటీలు, మొదటి బహుమతి 30,000వేలు, రెండవ బహుమతి 20వేలు, మూడో బహుమతి 10వేలు ఇస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు బైక్ రైస్ యువకులకు మొదటి బహుమతి 2వేలు, రెండవ బహుమతి వెయ్యి, పై కార్యక్రమాలు అన్నియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో జల్లిపల్లి గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

గోకులం షెడ్లను ప్రారంభించిన అధికారులు,నాయకులు

అనంతపురం రూరల్ జనవరి 10 ప్రభాతవార్త

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం అనంత రూరల్ మండలం మండలంలోని ఆకుతోటపల్లి, కందుకూరు, పూలకుంట, మన్నిల గ్రామాలలోని రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన గోకులం షెడ్డును అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ, రాగే మురళి ఎంపీడీఓ దివాకర్, ఏపీ ఓ చంద్రకళ, సర్పంచ్ లు త్రిలోకనాథ్ , ప్రశాంత్ కుమార్, ఎంపీటీసీలు రాగే రేవతి పెద్దప్ప,పంచాయతీ కార్యదర్సు లు అశోక్ బాబు, మల్లికార్జున, హైమావతి ,టెక్నికల్ అసిస్టెంట్లు బాలన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త

రాయలసీమలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని వడ్డెర్లు అన్నారు. అనంతపురం రూరల్ మండలం కృష్ణంరెడ్డిపల్లిలో వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న

04ATP13_04ATP13.qxd 11-01-2025 PM 10:33 Page 1

నల్లచెరువు మండలంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సుడిగాలి పర్యటన

గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెలే కందికుంట వెంకటప్రసాద్

నల్లచెరువు, జనవరి 11 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలి నందు వడ్డేర్ల సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేడుకల్లో భాగంగా కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా వడ్డే కులస్థులందరికి ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని దేవరింటిపల్లిలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరామర్శించారు. కుంట్లపల్లోలపల్లిలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంబించార. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, మరో వైపు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఐదేళ్లల్లో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశం చేశాడని, జగన్ మోహన్‌రెడ్డి పెచ్చుమీరిన అవినీతితో రాష్ట్ర ఆదాయ వనరులు దెబ్బతీశాయని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిన దుస్థితి నెలకొందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రోడ్డుపై గంపెడు మట్టివేసిన దాఖాలాలు లేవని విమర్శిలుగుప్పించారు. కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతున్న దని అందులో భాగంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

రూ.18కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా ప్రణాళిక రూపొందించామని అందులో భాగంగానే పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి సిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు కూడా బాధ్యతగా తీసుకొని ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, పశువైద్యాధికారి మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ దాదం శివారెడ్డి, మాజీ ఎంపిపి మాబూసాహెబ్, మేజర్ పంచాయితీ సర్పంచ్ పంచరత్నమ్మ, తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ జడ్పిటిసి నాగభూషణ నాయుడు, అబ్దులఖాదర్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ అశ్వత్‌నాయుడు, ఎద్దుల అంజినప్ప, లక్ష్మిపతి నాయుడు, నాగిరెడ్డి, డివి. వేణు, ఆనంద్, చిప్పటమడుగు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్సీపీలో నూతన కన్వీనర్ల నియామకం

- అసమ్మతి కన్వీనర్ల తొలగింపు

పుష్పగుచ్చం అందిస్తున్న కన్వీనర్ రాము , సత్కరిస్తున్న సి.ఎన్.పి.నాగరాజు

హిందూపురం జనవరి 11 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపికా వేణురెడ్డికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆసమ్మతి కన్వీనర్లను తొలగిస్తూ కొత్త కన్వీనర్‌లను ఆపార్టీ అధిష్టానం నియమించింది. లేపాక్షి కన్వీనర్ గా ఉన్న నారాయణస్వామి స్థానంలో నిస్సార్ ను, చిలమత్తూరు కన్వీనర్ గా ఉన్న రాజారెడ్డి స్థానంలో రామకృష్ణారెడ్డిని నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పాటు హిందూపురం మండల కన్వీనర్‌గా ఉన్న రాము ను మరోసారి అదే పదవిలో కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. హిందూపురం పట్టణాన్ని రెండు విభాగాలు గా చేస్తూ ప్రస్తుత పట్టణ అధ్యక్షులుగా ఉన్న మన్సూర్ కాను ఏబ్లాక్ అధ్యక్షులుగా, బిబ్లాక్ అధ్యక్షులుగా మున్సి పల్ కౌన్సిలర్‌చిన్నమ్మ భర్త, వైసిపి దళిత నాయకులు సి.ఎన్. పి.నాగరాజును ఎంపికచేశారు. అంతే కాకుండా పలువురు నాయకులు జిల్లా కమిటీలో కీలక పదవుల్లో నియమితులయ్యారు. ఈ క్రమంలో శనివారం ఉదయం కొత్తగా పదవులు పొందిన నాయకులు పెద్ద సంఖ్యలో స్థానిక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కార్యాలయానికి వచ్చారు. పార్టీ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డికి శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దీపికను, మరోసారి సీఎంగా జగనన్నను ఎన్నుకుంటామని ఆ దిశగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కురుబ విభాగం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మినీ గోకులాలు గోవుల సంరక్షణ కేంద్రాలు

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మిని గోకులాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ,ఎంపీ మాజీ మంత్రి దృశ్యం

కొత్త చెరువు జనవరి 11 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సంరక్షణ కేంద్రాలుగా మిని గోకులాలు గా నిలుస్తాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల పరిధిలో శనివారం. నాగిరెడ్డిపల్లి ,కొత్త దేవరపల్లి ,ఇండ్ల వెంకటపల్లిలో హిందూపురం ఎంపీపార్థసారథి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే మినీ గోకులాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 12,500 మినీ గోకుల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీగోకులాలు మంజూరయ్యాయనీ వెల్లడించారు.ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు మాసాల్లో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళులా కొనసాగి స్తూ ముందుకు పోతోందని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీసిఎంపవన్‌కళ్యాణ్ నాయక త్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు నిర్మాణం చేప ట్టామని తెలిపారు. ప్రతిఒక్కరూ మినీ గోకులాలు సద్వినియోగం చేసుకోవాల ని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తోందని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీ గోకులాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, సామకోటి ఆదినారాయణ, విజయకుమార్,సాలక్కగారి శ్రీనివాసులు , పుల్లప్ప, శ్రీరామ్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన శ్రీవారి గరుడోత్సవం

ధర్మవరం రూరల్ జనవరి 11 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం లో ముక్కోటిఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, దాతలు, భక్తతుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భం గా అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మూలవిరాట్ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేకించిన గరుడ పల్లకిలో స్వామివారిలను ఆశీర్వణలు చేసి పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో తో పాటు అడహక్క చైర్మన్ దాతలను ఘనంగా సన్మానించి వారి పేరిటన అర్చనలు పూజలు నిర్వహించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు పలువురి భక్తులను ఆకట్టుకున్నాయి.

సిసి రోడ్డు ను ప్రారంభించిన విప్ కాలవ

సిసిరోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ తదితరులు.

గుమ్మఘట్ట, జనవరి 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గలగల గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, పిఆర్‌డిఈ సుధాకర్‌నాయక్‌లు సిసి రోడ్డును ప్రారంభించారు. గలగల గ్రామంలో కొన్ని రోజులుగా గ్రామస్థులు ఇబ్బంది పడుతున్న కారణంగా రూ.34.75లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పశువుల షెడ్ నిర్మాణం చేపట్టారు. దానిని కూడా శనివారం ప్రభుత్వ విప్ కాలవ చేతుల మీదుగా ఆవిష్కరించారు. రోడ్డు నిర్మాణం పై గ్రామంలలో ఉన్నటువంటి ప్రజలు విప్ కాలవ శ్రీనివవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈపిఆర్ సుధాకర్ నాయక్, ఏఈ పిఆర్. రామశేఖర్, ఎపిడి ఆయేషా, ఎంపిడిఓ రామకృష్ణ, ఏపిఓ సూరేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, రాయదుర్గం నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్, కన్వీనర్ గిరిమల్లప్ప, గోనబావి ధానవేంద్ర, గలగల బంజోబ, కేపిదొడ్డి నాగరాజు, గోనభావి వడ్డేర సంఘం అధ్యక్షుడు ఎం.దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎపి అంగన్‌వాడీ స్థాయి సమావేశం

మాట్లాడుతున్న అంగన్‌వాడీ సంఘం నేతలు

అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయక్ భవన్‌లో స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇంతకు ముందు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1975 దేశవ్యాప్తంగా మొదటి 2600 సెంటర్లకు ప్రారంభమై నేడు 14 లక్షల సెంటర్లు 28 లక్షల మంది అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10 కోట్ల మంది పేద గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకి అనేక సేవలందిస్తున్నారు. ఇలాంటి అంగన్‌వాడిల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం గణేనాయక్ భవనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐసిడిఎస్2 ప్రాజెక్టులతో ప్రారంభం అయింది. నేడు మన రాష్ట్రంలో 257 ప్రాజెక్టులలో 55600 సెంటర్లలలో 1 లక్ష మంది అంగన్‌వాడీలు పనిచేస్తున్నారు. ఐఫా ఏర్పడి 34 సంవత్సరా లలో ఐసిడిఎస్ కాపాడుకోవడానికి అంగన్‌వాడీ సమస్యల పరిస్కారం కోసం దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి విజయం సాధించుకొన్నామన్నారు. ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా 24 రాష్ట్రాల్లో అంగన్‌వాడీ యూనియన్ విస్తరించిందన్నారు. మన రాష్ట్రంలో అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కారం కోసం చారిత్రక పోరాటాలు చేశామన్నారు. ఐఫా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలనే ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించా లని, గ్రాట్యూటీ అమలుచేయాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్ 1000 ఇవ్వాలని మినీ సెంటర్‌లో మెన్ సెంటర్‌లుగా మార్చుతూ జీవో ఇవ్వాలని, మట్టి ఖర్చులు జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలి తదితర డిమాండ్లను చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలి చాలని వేతనాలతో పెరిగిన ధరలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమన్నారు. వీటికి నిరసనగా భోగి మంటలలో విద్యుత్ బిల్లులు తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శకుంతల, రమాదేవి, కాత్యాయని జ్యోతి, లతా, విజయ, శ్రీదేవి, రంగమ్మ, నక్షత్ర రేవతి, అరుణ, పాతక్క, రామాంజినమ్మ, విజయనిర్మల, తిప్పీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకి మార్గదర్శి వడ్డే ఓబన్న

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 11 ప్రభాతవార్త

భవిష్యత్తు తరాలకి వడ్డేఓబన్న పోరాటస్ఫూర్తి మార్గదర్శకంగా నిలుస్తుం దని జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోదులు వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని జడ్పి సమావేశ మందిరంలో వడ్డేఓబన్న చిత్రపటానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రిటీష్‌పాలకులు రైతులపట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఓబన్న పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అలాంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలు భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన ఆర్టీసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు

నూతన బస్సులను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 11 ప్రభాతవార్త

అనంతపురం డిపోకు చెందిన రెండు నూతన సూపర్ లగ్జరీ బస్సులను ఆర్టీసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు చేతుల మీదుగా శనివారం అనంతపురం గ్యారేజ్‌లో ప్రారంభించారు. ఈ బస్సులో అనంతపురం నుండి నెల్లూరు వెళ్లుటకు ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుమంత్ ఆదోని, డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీలక్ష్మి, డిప్యూటి చీఫ్ మెకానికల్ మేనేజర్ రమేష్‌బాబు, డిపో మేనేజర్ నాగభూపాల్, లా ఆఫీసర్ చంద్రశేఖర, ఎంఎఫ్ నారాయణస్వామి, స్టోర్ ఇన్‌చార్జ్ జబ్బార్, ఆర్ఎం కార్యాలయం ఉద్యోగులు నాగార్జున, సాయిప్రసాద్, సెక్యూరిటీ ఎస్ఐ విజయ్‌కుమార్, వివిధ కార్మిక అసోసియేషన్ నాయకులు, పెద్దఎత్తున డిపోకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆశీర్వదించిన గణపతి సచ్చిదానంద స్వామి

-రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఇబ్బందులు అధిగమిస్తారని ఆశీస్సులు

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను అవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు, ప్రముఖ ఆధ్మాత్మికవేత్త గణపతి సచ్చిదానందస్వామి ఆశీర్వదించారు. అమరావతి విమానాశ్రమంలో అనుకోకుండా ఒకరినొకరు తారసపడగా గణపతి సచ్చిదానందస్వామి మంత్రి పయ్యావుల కేశవ్‌కు పూలమాలవేసి ఆశీస్సులు అందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఇబ్బందులను అదిగమిస్తారని ఆశీస్సులు అందించగా మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆశీర్వదించిన గణపతి సచ్చిదానందస్వామి

జోరుగా సాగుతున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్

-మ్యాచ్‌లను తిలకించిన ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి

క్రికెట్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 11 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్ జోరుగా సాగుతోంది. శనివారం జరిగిన మ్యాచ్‌లను ఎమ్మెల్యే జె.సి అస్మిత్‌రెడ్డి వీక్షించారు. ఇందులో భాగంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో ఆధార్‌కార్డు లెవెన్ వర్సెస్, సునామీ సూపర్ స్ట్రైకర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సునామీ సూపర్ స్ట్రైకర్స్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో బిఎంవి బాయ్స్ వర్సెస్ రఘు లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రఘు లెవెన్ జట్టు విజయం సాధించింది. మూడవ మ్యాచ్‌లో యోయో స్ట్రైకర్స్ వర్సెస్ మదీనా లెవెన్ జట్లు తలపడగా యోయో స్ట్రైకర్స్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 102 పరుగులతో భారీ విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌ల్లో మొదటి మ్యాచ్‌లో పిపిడి వారియర్స్ వర్సెస్ వెంకటాంపల్లి ఫ్రెండ్స్ ఎవెంజర్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో వెంకటాంపల్లి ఫ్రెండ్స్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో శ్రీచౌడేశ్వరి నరాపురం వర్సెస్ నరసాపురం మండలం మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీచౌడేశ్వరి 11 నరసాపురం జట్టు విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లో లియో యాడికి వర్సెస్ నెవర్ అండ్ ఫ్రెండ్ గన్నెవారిపల్లికాలనీ వారు ఆడగా గన్నెవారిపల్లి కాలనీ జట్టు విజయం సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు కౌన్సిలర్ విజయ్‌కుమార్, కందన్, సుధీర్‌లు తెలిపారు.

జిల్లాలో కుష్టువ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 11 ప్రభాతవార్త

కుష్టువ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాగి వున్న కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో జనవరి 20 నుండి ఫిబ్రవరి 2వతేదీ వరకు 14రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలు కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలో ప్రతి వ్యక్తికి కుష్టువ్యాధి పరీక్షలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల పిల్లలకు వైద్యపరీక్షలు చేయాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో వున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. గ్రామాల్లో కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించే కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని తెలియచేసే బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ రామచంద్రారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి, జిల్లా అధికారి డాక్టర్ అనుపమజేమ్స్, డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిఎంఎంఒ యుగంధర్, గంగాధర్‌రెడ్డి, డిఇఎంఒ త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి స్పోర్ట్స్ మీట్లో అబ్బురపరిచిన క్రీడా విన్యాసాలు

- అబ్బురపరిచిన బైక్ విన్యాసాలు - అలరించిన విద్యార్థులను నృత్య రూపాలు.

పుట్టపర్తి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త :

శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహించిన క్రీడా విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. శనివారం సత్యసాయి హెల్ప్ యు స్టేడియంలో ప్రశాంతి నిలయం బృందావన్ ముద్రణహల్లి అనంతపురం క్యాంపస్లకు చెందిన విద్యార్థులు ఈ విన్యాసాలలో పాల్గొన్నారు. ప్రతి ఏటా జనవరి 11న ఈ స్పోర్ట్స్ మేట్ కార్యక్రమాన్ని నిర్వహించడం అనవాయతీగా వస్తోంది. స్టేడియంలో వివిధ దేశాల పతాకాలతో సుందరంగా అలంకరించారు. మొదట విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. సత్య సాయి చిత్రపటాన్ని ప్రత్యేకమైన కారులో ఉంచి పతాక వందనం నిర్వహించారు. విద్యార్థుల సాహసోపేత క్రీడా విన్యాసాలు ఒళ్ళు గగుర్పాటు చేసే విధంగా ఉన్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుండి 10:30 వరకు తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి 7:00 నిమిషాల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో మోటారు సైకిల్ విన్యాసాలు, అగ్గిమంటల్లో బైక్ డ్రైవింగ్ చేయడం, జంనాస్టిక్స్ లాంగ్ జంప్, కారుపై ఎగరడం, ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈశ్వరమ్మ ప్రైమరీ బృందావన్, వైట్ ఫీల్డ్ నర్సింగ్ కళాశాల చిన్నారులు సాయంత్రం నిర్వహించిన, దశావతారాలు నృత్యరూపకం భారత రామాయణ హితురుత్తాంతంలోని నృత్యాలు ఆహుతులను అలరించాయి. ప్రశాంతి నిలయం క్యాంపస్ విద్యార్థులు తయారుచేసిన గరుడ వాహనంపై సత్యసాయి రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెటరన్ క్రికెట్ ప్లేయర్ కాళీ చరణ్, శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ఇంట్రెస్ట్ ఆర్జే రత్నాకర్, ట్రస్టు సభ్యులు చక్రవర్తి, నాగానంద, దేశ విదేశీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ 1 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. 2. అగ్నిగోళంలో నుంచి దూకుతున్న విన్యాసం. 3. సత్య సాయి కి పతాక వందనం చేస్తున్న విద్యార్థులు. 4. మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు. 5. నృత్య రూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు.